| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Nava Telangana | Hyderabad | 16/04/2017 |

# ఇంటర్‌లాక్‌తో మరింత భద్రత : కామధేను




నవతెలంగాణ-వాణిజ్య విభాగం

భారీ నిర్మాణాలకు ఉపయోగపడేలా తాము మార్కెట్లోకి శక్తిమంతమైన స్టీల్ బార్స్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్టుగా కామధేను సంస్థ వెల్లడించింది. సాధారణ స్టీల్ బార్స్‌తో పోల్చితే 2.5 రెట్లు మెరుగైన, శక్తివంతమైన 'ఇంటర్‌లాక్ స్టీల్ గ్రిప్' ఉక్కు ఉత్పాదనలను తాము అందుబాటులోకి తెచ్చినట్టుగా ఆ సంస్థ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దృఢమైన ఉత్పత్తి నిర్మాణాలకు అదనపు బలాన్ని సమకూర్చుతుందని వివరించారు. ఖచ్చితమైన భౌతిక, రసాయన గుణాలు, అధునిక రిబ్ డిజైన్ నిర్మాణంలో దృఢత్వాన్ని అందిస్తాయన్నారు. భూకంపాలు సంభవించినప్పుడు ఎక్కువ ఎత్తు భవనాలకు ఈ అధునిక ఇంటర్ లాక్ స్టీల్ అత్యుత్తమ భద్రతను అందిస్తుందన్నారు. సరైన కాంక్రీటు మిశ్రమంతో ఉపయోగించితే సక్రమంగా డిజైన్ చేయబడిన స్టీల్ బార్‌కి కోణీయ రిబ్స్ ఉండి స్టీల్, కాంక్రీట్ మధ్య ఇంటర్‌లాక్ శక్తిని పెంచుతుందన్నారు. తమ కంపెనీకి దేశ వ్యాప్తంగా 60పైగా ఫ్రాంచైజీ తయారీ యూనిట్లు ఉన్నాయన్నారు. పెయింట్ విభాగంలో 4000 మంది డీలర్లు, స్టీల్ విభాగంలో 4500మంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉన్నట్టుగా ఆయన వివరించారు.